ChimataMusic.com

# నెమలికి నేర్పిన నడకలివీ..

**చిత్రం: సప్తపది (1981)**

**పాడినవారు: S జానకి**

**గీత రచయిత: వేటూరి**

**సంగీతం: K V మహాదేవన్**

---

**పల్లవి:**

నెమలికి నేర్పిన నడకలివీ..

మురళికి అందని పలుకులివీ..

శృంగార సంగీత నృత్యాభినయ వేళ..

చూడాలి నా నాట్యలీల!!

నెమలికి నేర్పిన నడకలివీ..

మురళికి అందని పలుకులివీ..

శృంగార సంగీత నృత్యాభినయ వేళ..

చూడాలి నా నాట్యలీల!!

నెమలికి నేర్పిన.. ఆ అ ఆ..

నెమలికి నేర్పిన నడకలివీ..

## చరణం 1:

కలహంసలకిచ్చిన పదగతులు..

ఎల కోయిల మెచ్చిన స్వరజతులు..

కలహంసలకిచ్చిన పదగతులు..

ఎల కోయిల మెచ్చిన స్వరజతులు..

ఎన్నెన్నో వన్నెల వెన్నెలలు.. ఏవేవో కన్నుల కిన్నెరలు..

ఎన్నెన్నో వన్నెల వెన్నెలలు.. ఏవేవో కన్నుల కిన్నెరలు!!

కలిసి మెలిసి, కళలు విరిసి, మెరిసిన కాళిదాసు కమనీయ కల్పనా వల్ప శిల్పమణి మేఖలను..

శకుంతలను!!

ఓ ఒ ఓ.. నెమలికి నేర్పిన నడకలివీ..

## చరణం 2:

చిరునవ్వులు అభినవ మల్లికలు..

సిరిమువ్వలు అభినయ గీతికలు..

చిరునవ్వులు అభినవ మల్లికలు..

సిరిమువ్వలు అభినయ గీతికలు!!

నీలాల కన్నుల్లో తారకలు.. తారడే చూపుల్లో చంద్రికలు..

నీలాల కన్నుల్లో తారకలు.. తారడే చూపుల్లో చంద్రికలు..

కురులు విరిసి, మరులు కురిసి, మురిసిన రవివర్మ చిత్రలేఖనా లేఖ్య సరస సౌందర్యరేఖను..

శశిరేఖను!!

ఓ ఒ ఓ.. నెమలికి నేర్పిన నడకలివీ..

మురళికి అందని పలుకులివీ..

**శృంగార సంగీత నృత్యాభినయ వేళ..**

**చూడాలి నా నాట్యలీల!!**

**నెమలికి నేర్పిన నడకలివీ..**